సి.సి.పి.ఎస్. మద్దతుదారుల కేంద్రం నుండి

Process Safety Beacon

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

Messages for Manufacturing Personnel

Sponsored by CCPS Supporters

# ప్రమాదభరిత రసాయనాలను నిల్వ ఉంచడం, మరియు రవాణ

అక్టోబర్ 2010









మీ కర్మాగారంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధగా ఉత్పత్తుల తయారీలో పనిచేస్తున్నారు, కానీ దీనితో కర్మాగారపు ఉత్పత్తి ప్రక్రియ భద్రతా విధానము పరిపూర్ణమయినట్లు కాదు. మీరు రసాయనాలను ఏవిధంగా భద్రపరుస్తారు. ఉత్పాదక స్థితులలో వచ్చే ఉప ఉత్పత్తులను ఎలా వినియోగిస్తారు. ప్రమాదభరితమైన రసాయనాలను ఏమి చేస్తారు? ఈ ప్రమాదభరిత రసాయనాలను ఎలా తరలిస్తారు? వాటిని ఎవ్వరి ద్వారా నాశనం చేయిస్తారు? ఈ ప్రక్రియలో ప్రమాదాలకు తావు ఉంది. పైన చూపించిన ఉదాహరణ చిత్రాలు తిలకించండి!

1. ఒక గోదాములో నిల్వ ఉంచిన పనికిరాని రసాయనం, వేరొక కలియకూడని రసాయనంతో కలసి విస్ఫోటనము జరిగి గోదాము పైకి రసాయనం వ్యాపించడం చూడవచ్చు.
2. ఒక కారిపోవుచున్న ఐ.ఎస్.ఓ. వాహకము కదలికలో దానిలో గల రసాయనం పేలి, మంటల వ్యాప్తిని రెండవ చిత్రంలో చూడవచ్చు.
3. ఒక రసాయనిక సమ్మిళిత పదార్థము రైలు రోడ్డు ట్యాంక్ కార్‌పై ఉంచారు. దానిపై లైనింగ్ సరిగాలేనందున, ఇనుముతో ఆ రసాయనం పాలిమరైజేషన్ చర్య జరిగి, విస్ఫోటనానికి దారితీసింది.
4. సరిగా ప్యాక్ చేయని లిథియమ్ బ్యాటరీలు రవాణాచేయుచున్నప్పుడు మంటలు వ్యాపించాయి.

## మీరు ఏమి చేయాలంటే?

- మీ కర్మాగారంలో గల రసాయనాలు గల కంటైనర్ల నుండి చిన్న డబ్బాల వరకు సరియైన లేబుల్స్‌ను అతికించండి. దీని ద్వారా వాటిలో ఉన్న రసాయనం గురించి అందరికి తెలుస్తుంది.
- ల్యాబ్ మరియు కర్మాగారాల వ్యర్థపదార్థముల తొట్టెలపై సరియైన లేబుల్స్ అతికించండి. వేటిని ఎందులో వేయాలో తెలపండి!
- వ్యర్థపదార్థాలు కలిగిన ప్యాకెట్లను ఎక్కువ కాలం కర్మాగారాలలో ఉండకుండా చర్యలు తీసుకోండి.
- రసాయనాలను ఎగుమతి చేసేటప్పుడు – భద్రతా విధానాలను గుర్తెరిగి సక్రమంగా పాటించండి. మీరు పంపే రసాయనాల డబ్బాలపై సరియైన లేబుల్స్‌ను అతికించడం, ప్యాకింగ్‌లో కూడా సరియైన జాగ్రత్తలు పాటించడం మరవకండి.
- ప్రమాదకరమైన రసాయనాలను ఎగుమతి చేసేటప్పుడు, ముందుగా ఎగుమతి చేసే డబ్బాను పరిశీలించి, లీకులు లేకుండా గమనించిన తరువాత నింపండి.
- గోదాములలో రసాయనిక పదార్థాలను నిలువ చేసే విధానాన్ని తెలుసుకొని, తూ.చ. తప్పకుండా పాటించండి.
- మీ కర్మాగారంలో ప్రమాదకర రసాయనాలను దిగుమతి చేసే విధానాన్ని తెలుసుకొని పాటించండి. దిగుమతి అయిన రసాయన డబ్బాల లేబుల్స్‌ను వాటికి సంబంధించిన కాగితాలను సరి చూసుకోండి!
- రసాయనాలను దిగుమతి చేసుకున్నప్పుడు, కంటైనర్స్ లేదా ట్యాంకులకు ఏమైనా లీకులు ఉన్నాయో లేదో గమనించి, వెంటనే రక్షణ చర్యలు చేపట్టండి!
- మీ విధి నిర్వహణలో ఎక్కడైనా, ఎప్పుడైనా ట్యాంక్ గానీ, కంటైనర్ గానీ లీకుకు గురి కావడం గమనిస్తే, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి – దానిని అరికట్టే చర్యలు తీసుకునేలా చేయండి!

**ప్రమాద భరిత రసాయనాల నిల్వ ఉంచే పద్ధతిలో రక్షణ / రవాణాలలో తగు జాగ్రత్తలు తీసుకోండి!**

AIChE © 2010. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.